# 8. కలం స్నేహం



వంశీకృష్ణ,
ఇంటి నం.: 101,
అహిల్యాబాయి నగర్,
చంద్రపూర్,
తేది : ..............

ప్రియమైన సయ్యద్‌కి,

నీ చిరునామా వివరాలు ఆదర్శ విద్యార్థి మాసపత్రికలోని 'కలం స్నేహం' శీర్షికలో చూశాను. మన ఇద్దరి అభిరుచులు ఒకటే. అందువల్ల నీతో కలం స్నేహం చేయాలనిపించింది.

నా పేరు వంశీకృష్ణ, మా ఊరు చంద్రపూర్. మా ఊరి విశేషాలు నీకు తెలియ చేయాలనుకుంటున్నాను. చంద్రపూర్ పాతపేరు చాందా. దీనిని ఒకప్పుడు గోండు రాజులు పరిపాలించారని వారు ఈ పట్టణం చుట్టూ ఎత్తైన గోడలతో, నాలుగు ముఖద్వారాలు నిర్మించారు. అవి అంచలేశ్వరీ, బింబా, జట్పుర, పఠాన్‌పుర ద్వారాలు.

మా ఊరిలోని రామ్‌డా తలాబ్ చాలా అందంగా ఉంటుంది. అక్కడ నౌకావిహారం చేయడం చాలా ఉల్లాసాన్ని కలగచేస్తుంది. మహంకాళీ మందిరం చూడముచ్చటగా ఉంటుంది. అంతేగాక ఇచ్చట సి.టి. పి.సి. కరెంట్ తయారీ కేంద్రం కూడా వుంది. భూగర్భం నుండి బొగ్గు తీసే దృశ్యాలను ఇక్కడ చూడవచ్చును.

చంద్రపూర్‌కి 40 కి.మీ. దూరంలో తాడోబా జాతీయ ఉద్యానవనం ఉంది. ఇచ్చట టేకు, బెహడా, బోర్, కుసుమ్, సల్లై, సీసమ్ మొదలగు చెట్లకు ప్రసిద్ధి.

అంధారీ వన్యమృగ సంరక్షణ కేంద్రంలో పులులు, సంబార్‌లు, జింకలు, అడవి ఎలుగుబంట్లు, చిరుతపులులు, ముళ్ళ పందులు, లంగూర్‌లు మొదలగు జంతువులు కనిపిస్తాయి.

మీ ఊరిలో ఉండే విశేషాలతో ఉత్తరం రాయగోరుతాను. పెద్దలకు నా నమస్కారములు. సెలవుల్లో తప్పకుండా మా ఊరికి రావలసినదిగా కోరిక. నీ జవాబు కొరకు ఎదురు చూస్తుంటాను.

ఇట్లు,
నీ స్నేహితుడు,
వంశీకృష్ణ.

**చిరునామా:-**
సయ్యద్,
ఇంటి నం.: 2
కస్తూరిబా చాల్,
దర్గా వీధి,
నాందేడ్.

YLBC3S



**చదవండి – రాయండి :–** మీ ఊరి విశేషాలను వివరిస్తూ మీ కలం స్నేహితుడు/స్నేహితురాలికి ఉత్తరం రాయండి.